845) నాటా / రేవతి...పెద తిరుమలాచారి కృతి

ప|| అనాది జగములు అనాది దేవుడు | వినోదములు గని విసుకదు మాయ ||

చ|| పుట్టేటి జీవులు పోయిన జీవులు | వొట్టిన జీవులు ఉన్నారు |
చుట్టేరు దినములు సూర్యచంద్రాదులు | తెట్ట దెరువునవె తేగడు కాలము ||

చ|| కలడు బ్రహ్మయును కలరింద్రాదులు | కలవనేకములు కార్యములు |
ఫలభోగంబులు పైపైనున్నవి | కలియు గర్మము గడవగ లేదూ ||

చ|| శ్రీవేంకటేశుడు చిత్తములో వీడె | భావము లోపల భక్తియిదే |
భావించి బ్రతుకుట ప్రపన్నులు వీరిదె | యేవల జూచిన యిహమే పరము ||